విశాలాంధ్ర

విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మే డే వేడుకల్లో పాల్గొనండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను సోమవారం ఘనంగా నిర్వహించాలని సీపీఐ శ్రేణులకు, ఏఐటీయూసీ, కార్మిక ప్రజాసంఘాలు, సానుభూతిపరులకు ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికవర్గ చిరస్మరణీయమైన రోజు మేడే అని 1886లో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం చేసిన పోరాటం ప్రపంచ దిశనే మార్చిందని ఆ పోరాట కిరణాలు ప్రపంచవ్యాప్తంగా ఎదజల్లి ఈ రోజున 137 వ మేడే దినోత్సవం జరుపుకుంటుందని దానిలో భాగంగా మచిలీపట్నంలోని ఏఐటీయూసీ అనుబంధ సంస్థలు వాడవాడల మేడే పతాకాన్ని ఎగురవేసి నేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.

గన్నవరం గ్రామ పంచాయతీకి అవార్డు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం గ్రామ పంచాయతీకి స్నేహ పూర్వక గ్రామ పంచాయితీ అవార్డును జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా గన్నవరం నిడమర్తి సౌజన్య అందుకున్నారు. జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అవార్డులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా గన్నవరం మండల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ రాజాబాబు తొలుత గన్నవరం జిల్లాపరిషత్ బాలికల పాఠశాలను అందులో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మధ్యాన్న భోజన పథకాలను పరిశీలించారు. అనంతరం కేసరపల్లి జగనన్న లే అవుట్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

పిన్నమనేని కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : జిల్లా, రాష్ట్ర, దేశ రాజకీయలలో బహు రాజకీయ చరిత్ర కలిగిన పిన్నమనేని కోటేశ్వరరావు సతీమణి పిన్నమనేని రాజమ్మ ఇటీవల అకాల మృతి చెందిన విషయం తెలుసుకున్న పెదపారుపూడి మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు నత్త భూషణ్‌కుమార్, ఏపీ అరుంధతి బందు సంక్షేమ సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు శనివారం పరామర్శించారు. రుద్రపాకలో మృతుని స్వగృహంలో పిన్నమనేని కోటేశ్వరరావు రాజమ్మల తనయుడు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావును పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పేదల పక్షపాతి కాగిత

విశాలాంధ్ర-పెడన : పేదల పక్షపాతి కాగిత. వెంకట్రావు అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను) అన్నారు. శనివారం బస్టాండ్ సెంటర్లోని పార్టీ స్థూపం వద్ద మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ కాగిత వెంకటరావు ద్వితీయ వర్ధంతిని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్ను మాట్లాడుతూ అనేక పదవులు అలంకరించినప్పటికీ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కలవారని అందర్నీ కలుపుకునే మంచి మనిషి కాగిత వెంకట్రావు అని అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి కాగిత వెంకట్రావు అటువంటి మహనీయులు తెలుగుదేశం పార్టీ కోల్పోవడం దురదృష్టకరమని నిత్యం పేదల కోసం పరితపించే నాయకుడు కాగిత వెంకటరావు అని అన్నారు. రామలక్ష్మి వీవర్స్ కాలనీలో అమ్మ ఫౌండేషన్‌లో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, అనుముల పూర్ణచంద్రరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు), తమ్మా. భీమయ్య, వెలిగట్ల ప్రసాద్, పరసా జితేంద్ర, మహమ్మద్ హమీదుల్లా, సేనాపతి అజయ్ కుమార్, కుర్షి ద్ బేగం, వంగపాటి నాగరాజు, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు యర్రా. మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నృత్య దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య క్షేత్రమైన కూచిపూడి లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో శనివారం అంతర్జాతీయ నృత్య దినోత్సవం నిర్వహించారు. ఆ కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో కొనసాగిన ఈ వేడుకలలో విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శనలతో కూచిపూడి మూలపురుషులు శ్రీ సిద్ధేంద్రయోగికి, నాట్యానికి ఆద్యులైన శ్రీ నటరాజ స్వామికి నీరాజనాలను అర్పించారు. ఈ కార్యక్రమంలో కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాథ శాస్త్రి(మృదంగం), తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకి అంబేద్కరిజం-ఇంటింటి రాజ్యాంగం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గడపగడపకి అంబేద్కరిజం-ఇంటింటి రాజ్యాంగం కావలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఆల్ ఇండియా ఎస్టి, ఎస్సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు నూతక్కి కృష్ణ రేఖ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జై భీమ్ దేశ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భారత రాజ్యాంగం అనువాదం-విశ్లేషణ చేసిన పుస్తకాన్ని అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఓట్లు మనవి- సీట్లు వారివా,ఓట్లు మనవే-సీట్లు మనవే అనే లక్ష్యంతో మన రాజ్యం స్థాపనకై దాసరి చెన్నకేశవులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ దేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాసు పకీరప్ప,ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్లనూరు విలేజ్,నందిపాటి శ్రీనివాస్,ఎనిబాక వెంకటసుబ్బయ్య,పరకాల ఝాన్సీ రాణి, పాల్గొన్నారు.

బాల్యం వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలలందరు ఆనందంగా ఉండే సమాజాన్ని-బాల్య వివాహాలు లేని సమాజాన్ని అందరూ కలిసి నిర్మించాలని, ఆపదలో ఉన్న బాలలకు అండగా, భరోసా చైల్డ్ లైన్ -1098 ఉంటుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి వై.జాన్సన్ అన్నారు.శనివారం కృష్ణలంకలోని అమరజీవి పొట్టిశ్రీరాములు హైస్కూల్ ఆవరణలో చైల్డ్ లైన్ -1098,ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం మహిళా పోలీసు సిబ్బంది,మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో బాలల కొరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహిచారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 'ఆపదలో ఉన్న బాలల రక్షణకు చైల్డ్ లైన్-1098 టీం చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కె. ప్రకాష్ కుమార్,చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ పి.నాగరాజు, టీమ్ సభ్యులు సూరిబాబు, అబ్రహం, ప్రవీణ్,సచివాలయం మహిళా పోలీసులు ఎ.స్నేహసుధ, డి.ఆశ,వి.జోష్న, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంఘం గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం సీపీఐ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ రైతు సంఘం మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సభలో గౌరవ అధ్యక్షులుగా ముక్కమాల ఉమామహేశ్వరరావు, అధ్యక్షుడిగా శనగల సుబ్బారెడ్డి, కార్యదర్శిగా కాట్రగడ్డ రామచంద్రజోషి, కార్యవర్గ సభ్యులుగా గొంది శోభన చలపతిరావు, వెంగళ సాంబశివరావు, (శివయ్య) బోయపాటి శివరామ కిష్టయ్య, పలగాని వెంకయ్య, అడుసుమిల్లి నాగేశ్వరరావు, నందమూరి బాబురావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

19న సీఎం జగన్ గుడివాడ పర్యటన

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 3వ వార్డులో వైసీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న మన భవిష్యత్ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో పలు కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 19వ తేదీన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుడివాడ పర్యటన ఖరారైందన్నారు. అదేరోజు టిడ్కో ప్లాట్‌లను లబ్దిదారులకు అప్పగించడంతోపాటు, జగనన్న లేఅవుట్‌ను సీఎం పరిశీలిస్తారన్నారు. నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో శాశ్వత తాగునీటి పరిష్కారానికి రూ.130 కోట్లతో చేయనున్న వాటర్ వర్క్స్ పనులకు పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. గుడివాడ పట్టణంలో 2 వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ప్రభుత్వ సంస్థలు

సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గూడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ, బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ సంస్థలను దోచిపెట్టె విధానాలు చేస్తున్నాయని సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం సీపీఐ పెడన నియోజకవర్గం మహాసభ పేరిశెట్టి ఉమాకాంతం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వైయస్సార్‌సీపీ ప్రభుత్వ విధానాలు, తెలుగుదేశం పార్టీ గతంలో ప్రభుత్వ విధానాలు, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ విధానాలు ప్రైవేటీకరణ బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టె విధానాలు మతోన్మాదం బెంగళూరులోనూ కేరళను అనుసరించిన చర్యలను విసదీకరించారు.

సీపీఐ పెడన నియోజకవర్గ కమిటీ ఎన్నిక :

సీపీఐ పెడన నియోజకవర్గ కార్యదర్శిగా పేరిశెట్టి ఉమాకాంతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా సహాయ కార్యదర్శులు తాతయ్య, అడ్డాడ ప్రసాదరావు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మోదీని సాగనంపేందుకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ముందుకు నడవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.తాతయ్య అన్నారు. స్థానిక నెహ్రూచౌక్‌లో శనివారం ఏఐటీయూసీ నాయకులు దుంపల వెంకటనరసింహారావు ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార భేరిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలసి తాతయ్య మాట్లాడుతూ బీజేపీ మతోన్మాదంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశ స్పందను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతు ప్రైవేటీ కరణ విధానాలను తీసుకువస్తుందని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం నిర్మాణ పనులపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వనికి తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకంపై ఉద్యమించటం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు ప్రజలు బుద్ధి చేప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ సత్యనారాయణ, గుడిపూడి బాబురావు, బి.నాగరాజు ఎం.పద్మారావు, ఎం.సత్యనారాయణ, గౌరీనాయుడు, జి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా సర్కిల్‌పేట అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిని జైల్లో వేసే పరిస్థితి, ప్రజలపై అధిక భారాలు, కార్మిక చట్టాల కుదింపు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాల్ని అనుసరిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దెదించాలని దీనికి కార్మికులందరూ కలిసి రావాలని ఆయన కోరారు. వామపక్షాలు చేస్తున్న ఈ ఉద్యమానికి ప్రజలు సహకరించాలని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ ఐక్యంగా ప్రజలపై పడే భారాలకు వ్యతిరేకంగా పోరాటాలలో కలిసి రావాలని, వామపక్షాలు చేస్తున్న ఉద్యమానికి ఊపిరి అందించాలని పిలుపునిచ్చారు. సీపీఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల ఈ కాలంలో ప్రజలపై నోట్ల రద్దు విషయంలో, ప్రజలపై జీఎస్టి అధిక భారాలు వేసి ప్రజల నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఈ రాష్ట్రంలో అధికార పార్టీ గానీ, ప్రతిపక్ష పార్టీ గానీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు రత్నకుమారి, తురక లక్ష్మణరావు, సీపీఎం నగర సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీహెచ్ రాజేష్, ఎండి యూనస్, మిరియాల ఆనంద్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు చేరిన వైఎస్సార్ పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మే 1వ తేదీ తెల్లవారుజాము నుంచి పంపిణీ చేయాల్సిన ఏప్రిల్ నెలకి చెందిన వైయస్సార్ పెన్షన్ కానుక నగదు శనివారం నాటికే ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ డ్రా చేసి సాయంత్రానికి వలంటీర్లకు అందజేశారు. మండలంలోని 16 సచివాలయాలలో కూచిపూడి, పెదపూడి, అయ్యంకి, కాజ సచివాలయాలకు మాత్రం పంపిణీ చేయాల్సిన పెన్షన్ డబ్బులలో ఉదయం పూట తొలి విడతగా మూడు వంతులు రాగా అదేరోజు సాయంత్రానికి మిగిలిన మొత్తం కూడా వచ్చిందని అధికారుల ద్వారా తెలిసింది ఈమండలంలోని 16 సచివాలయాలలో 8,591 మంది పెన్షన్ దారులకు వైయస్సార్ పెన్షన్ కానుక నిధులు రూ.2,32,34,750 ప్రభుత్వ విడుదల చేసింది.

దివ్యాంగుడికి పింఛన్ పెంపుదలకు కృషి చేస్తా

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి కృష్ణాజిల్లా దివ్యంగుల ప్రెసిడెంట్ అమ్మిరెడ్డి రజిని శనివారం స్థానిక 15వ డివిజన్ లోని ఇంగ్లీష్ పాలెం లో దివ్యాంగుడు మాదిరెడ్డి శ్రీనివా సరావుని పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ రూ.3 వేలు పెన్షన్ కాదు ఇంకా పెరగాలి, దాని గురించి నేను జీవో ప్రకారం మాట్లాడి మీ పెన్షన్ పెంచే విధంగా నేను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆవిడకి ఒక అర్జీ సమర్పించినారు.

అంధకారంలో యువత భవిష్యత్తు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మూడ కొత్త మాస్టర్ ప్లాన్ మచిలీపట్నం భవిష్యత్తు వెనక్కు వెళ్లేలా ఉందని కొంతమంది కబంధ హస్తాల్లోకి వెళుందని కార్పొరేటర్ చిత్తజల్లు రాము ఆరోపించారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముడా మాస్టర్ ప్లాన్లు వల్ల బందర్ లో ఇండస్ట్రీస్ పెట్టే పరిస్థితి లేదని భవిష్యత్తు దీనివల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని, ప్రజల పక్షాన తెలుగుదేశం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నదని దీనికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు దింటకుర్తి సుధాకర్ బాబు, అన్నం ఆనంద్, దేవర పల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆశీల విషయంలో కౌన్సిల్లో రగడ

విశాలాంధ్ర-పెడన: ఆశీల విషయంలో కౌన్సిల్లో రగడ చోటు చేసుకుంది. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళ. జోత్స్నారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ బోలెం.వెంకటేశ్వరరావు (కొండ) మృతికి సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు ఈ సమావేశంలో జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా పావని మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో హైకోర్టు నుండి ఆశీలవిషయంలో స్టే రాలేదని చెప్పియున్నారు. ఆ స్టే వచ్చి ఉన్నదా వస్తే ఈ కౌన్సిల్లో ఎందుకు పెట్టలేదు అని కౌన్సిలర్ కమిషనర్‌ని ప్రశ్నించారు. పట్టణంలో ఆవుల బెడద ఎక్కువగా ఉన్నదని కమిషనర్ ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ కి కౌన్సిలర్ మట్టా పావనికి తీవ్ర వాగ్వివాదం జరిగింది. కౌన్సిలర్ చంద్రబాబు మాట్లాడుతూ పెడన పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉన్నదని శిల్ట్ మే నెలలో తీస్తారా లేక వర్షాకాలంలో తీస్తారా అని ఏఇని ప్రశ్నించారు. ఈశిల్ట్ విషయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నా వార్డులో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యమని ఆయన అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మొత్తం పది అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బైలపాటి. జ్యోతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, మున్సిపల్ కమిషనర్ మల్లవరపు.అంజయ్య, మున్సిపల్ ఏఈ రామాంజనేయులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బి రమ్య, సీనియర్ అసిస్టెంట్ సుందరం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ వైసీపీ విజయం ఖాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : మళ్ళీ వైసీపీ విజయం ఖాయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఆయన తనయుడు సింహాద్రి వికాస్ బాబు గ్రామ సచివాలయం-3 పరిధిలో 728 ఇళ్లకు వెళ్ళి సంక్షేమ పథకాలు వివరించారు. సమస్యలు పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అపూర్వ మద్దతుతో రాబోయే ఎన్నికలకు వైసీపీ స్పష్టమైన వైఖరితో ముందుకు వెళుతోందని తెలిపారు. ఇప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు ఎవరితో ఎవరు కలవాలో అర్థం కాక గందరగోళంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో జగన్ మోహనరెడ్డి అందించిన పారదర్శక పాలనతో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు వైసీపీని మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ నసీమ్ ఘోరీ, మోపిదేవి ద్వారకానాథ్, ఫణి, బొందలపాటి లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయనందుకే
బీజేపీకి మద్దతు ఇస్తున్నారా ?

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం జరుగుతుందని అనంతరం ప్రజల అవసరాలు భావోద్వేగాలు ప్రకారం ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలి అయితే మన రాష్ట్రంలో అధికా,ప్రతి పక్ష పార్టీలు కేంద్రంలోని బిజెపి వద్ద మోకరిల్లటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షుడు నేతి మహేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు-జాతీయపార్టీల పాత్ర అన్న అంశం మీద జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రసంగం చేస్తూ రాష్ట్రంలో అధికా వైసిపి,ప్రతిపక్ష టిడిపి ,జనసేన పార్టీలు ప్రధాని మోదీ వద్ద గుర్తింపు కోసం ప్రాకలాడటం వలన మన రాష్టాకిని తీవ్రమైన నష్టం చేకూర్చినట్లు అవుతుందన్నారు. నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ బీజేపీ ని చీదరించుకొంటుంటే రాష్ట్ర పార్టీలేమో బీజేపీ కి మద్దత్తు కోసం వెంపరలాడుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ సెక్రెటరీ బొప్పన రాజశేఖర్ రావు మాట్లాడుతూలో ప్రజలు రాష్ట్రానికి ఏమికావాలో ఆలోచించానన్నాళ్లు రాజకీయ పార్టీలను ప్రశ్నించే అధికారం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ నవక్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు, రాజకీయ అనలిస్ట్ అల్లాడి జోసెఫ్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు రాము కొసనం పాల్గొన్నారు.

భారత రాజకీయాలు
నేడు మత ఆధిక్యతలోకి..

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : భారత సమాజం యువతీ ,యువకుల సహజమైన ప్రేమ, ఆకర్షణను నేరంగా పరిగణిస్తుందని భిన్న సమూహాలు తమ ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం గొంతు విప్పుతున్న సందర్భంలో సమాజంలోని లైంగిక వ్యక్తిత్వాలను లోతుగా అర్థం చేసుకోవాలని ట్రాన్స్ జెండర్ తాషి పిలుపు నిచ్చారు. విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ముగ్గురు ముస్లిం కవులు రాసిన బహిరంగ ప్రకటన ఇబ్రహీం నిర్గుణ్ ,అస్మాని, మహమూద్. కళ చెదరని స్వప్నం కవితా సంపుటాలును ,పావని రచించిన సిక్స్ ప్యాక్ రాముడు కథలను బిట్టూ రచన లైంగిక వైరుధ్యాలుపై చర్చాగోష్టి నిర్వహించారు. దీనికి విరసం సభ్యులు మేదక యుగంధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ట్రాన్స్ జెండర్ తాషి మాట్లాడుతూ లైంగికతలోని స్వేచ్ఛను ,సంప్రదాయ భారత సమాజం అవగాహన చేసుకోవాలని సమాజం మారాలనుకున్నవారు సమాజంలోని అన్ని సమూహాలు గౌరవప్రదంగా జీవించగలగాలని, సమూహాల సామాజిక, మానసిక, శక్తి సామర్థ్యాలు సమాజానికి ఉపయోగపడాలని కొన్ని శారీరిక ప్రత్యేకతల కారణంగా ఏ సమూహాన్ని సమాజం నుండి వేరు చేసి కించపరిచే స్థితి ఉండకూడదన్నారు. అధ్యాపకుడు, కవి సుంకర గోపాల్, కవి ఇబ్రహీం నిర్గున్, అనిల్ దానీ వైశ్నవ శ్రీ, మందరపు హైమావతి, చలపాక ప్రకాష్, మోహన రామ్ ప్రసాద్, అరసవెల్లి కృష్ణ పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో శనివారం స్థానిక 29వ వార్డులోని బేతవోలులో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావి ప్రజలనుండి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గుడివాడ అభివృద్ధి అంటే ఇది అని నిరిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శొంఠి రామకృష్ణ, నాయకులు పొలాసి ఉమా,యార్లగడ్డ సుధారాణి, పంద్రాజు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లాలోని వేలేరులోని 'నవోదయ' పాఠశాలలో 6వ తరగతి చేరటానికి శనివారం ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. మొవ్వ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలో చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వచ్చారు. ఈ పరీక్షలకు 107 మంది దరఖాస్తులు దాఖలు చేసుకోగా 11 మంది గైర్హాజరవటంతో 96 మంది మాత్రమే పరీక్షలు రాసినట్లు సిఎస్ జొన్నలగడ్డ కవిత తెలిపారు. ఈ పరీక్షలకు అబ్జర్వర్‌గా ఎం సంపత్ కుమార్ వ్యవహరించారు.

రెజ్లింగ్ క్రీడా మహిళలకు రక్షణ కల్పించలేని స్థితిలో బీజేపీ

మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవాని

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టీనగర్) : దృఢమైన రెజ్లింగ్ క్రీడా మహిళలకు రక్షణ కల్పించలేని స్థితిలో బీజేపీ ప్రభుత్వం ఉందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గా భవాని అన్నారు. డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు, ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన ఫిర్యాదులపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో విఫలమైనందుకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. చిట్టీనగర్ సెంటర్‌లో ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గ భవాని మాట్లాడుతూ బీజేపీ, ఒక ప్రక్క 'బేటి బచావో-బేటి పడావో' అంటూనే పాలనలో మాత్రం మహిళలకి రక్షణ లేకుండా పోతుందన్నారు. దృఢంగా ఉండే రెజ్లెస్ మహిళలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పురవీధుల్లో దాదాపు నాలుగు నెలల నుంచి రెజ్లర్స్ మహిళలపై లైంగిక వేధింపులు గురిచేస్తున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వలన లైంగిక వేధింపులకు గురయ్యామని ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరినా ఎటువంటి చర్యలు తీసుకోపోగా, మళ్లీ అతనిని అధ్యక్షుడిగా కొనసాగించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గుజరాత్‌లో బాల్కిస్ భాను కేసులో దోషుల్ని బయటికి తీసుకొచ్చి పూలదండలు వేసి సత్కరించారని పేర్కొన్నారు. ఎక్కడ మహిళలపై అత్యాచారాలు జరిగిన అక్కడ కారకులు బీజేపీ వారు అని తెలిసి వాళ్ళని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో ఉంటే నేరం చేసిన వారిని శిక్షించటానికి ప్రయత్నాలు చేయట్లేదనే విషయం తేటతెల్లమైన సంఘటనలు అనేక రాష్ట్రాల్లో జరుగుతున్నాయన్నారు.

దేశం కోసం జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న యువతులు కష్టంతో చెమట చిందించి అనేక సందర్భాల్లో, మన జాతీయ జెండాను గర్వంగా ఎగురవేసి ఉన్నతంగా నిలిచి, దేశానికి కీర్తిని తెచ్చిన ఈ యువ ఔత్సాహిక మహిళల దేశానికి గరవ్వఆరణంగా ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదుదారుల్లో మైనర్ కూడా ఉన్నపటికీ పోలీసులు కేసు నమోదు చేయడంలో విఫలమైయ్యారని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నించారు. అమిత్ షా దగ్గర నుంచి అందరూ అతనికి సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. క్రీడా సంస్థలో ఉన్న వారందరూ ఉన్నత స్థిఇలో ఉన్నా ఈ రకంగా మహిళలపై అన్యాయం జరిగిన పట్టించుకోరు, లైంగిక వేధింపులు జరిగిన పట్టించుకోరని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీసీఐకి అమిత్ షా కొడుకు అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని గమనించాలి వారంతా కలిసి మహిళలపై ముకుమ్మడి దాడి చేస్తుంటే పోలీసు యంత్రాంగం చూస్తూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించిందని మండిపడ్డారు. ఇదేనా బీజేపీ పరిపాలనలో మహిళలకి రక్షణ అంటే అని ప్రశ్నించారు. తీవ్రమైన అభియోగాలు వచ్చిన నేపథ్యంలో పోలీసుల నుండి తక్షణ చర్యలు అవసరమని డిమాండ్ చేశారు.

ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఢిల్లీ పోలీసుల జాప్యం తగదన్నారు. పీఓఎస్‌హెచ్ చట్టాన్ని నేరపూరితంగా ఉల్లంఘించడం దిగ్భ్రాంతి కలిగించడమే కాకుండా సిగ్గుచేటు అన్నారు. మన రాజ్యాంగంలో లైంగిక వేధింపులు, హింస గురైన వారి హక్కులను కాపాడటం పోలీసుల ప్రాథమిక విధి అన్నారు. ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకుండా, ఫిర్యాదుదారులను వేధించడంలో ఢిల్లీ పోలీసులు తీరు దారుణమన్నారు. ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నది బీజేపీ అధికార బలం ఉందని స్పష్టమైందన్నారు. ప్రజాదరణ పొందిన దృఢమైన యువతులకు న్యాయం కోసం పగలు రాత్రి ధర్నాలు చేయవలసిన పరిస్థితిని చూస్తే, ఇక సామాన్య మహిళలు పోలీసుల నుండి రక్షణను ఎలా నమ్మగలం,న్యాయం ఎలా జరుగుతుంది సందేహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాలు కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మహిళల రక్షణ కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. .

ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడడబ్ల్యూ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నాయకులు తమ్మిన దుర్గా, దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతి, అండమాని నాగమణి, డి పుష్ప, జి రాహేళమ్మ, ఆర్ అనసూయ, ఝాన్సీ లక్ష్మి, ఇందిరా, లీల, దుర్గా, ధనలక్ష్మి , ఎస్ విజయ, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, నాయకులు కాళ్ల విజయ్, కె భార్గవ, కొరికిన రామినాయుడు, కొరికిన నీలం నాయుడు, ఎస్ మోహన్, ప్రసాద్, ఆర్ ఆనంద్, ఎం రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయి కుమార్, ఈ అయ్యప్ప, శివ, రాజేష్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు...అధిక ధరలు ఇవే మోదీ ప్రగతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఒకవైపు మహిళలపై వేధింపులు, మరోవైపు పేద, మధ్యతరగతి వర్గాలపై గ్యాస్ తదితరాల ధరల పెంపు భారం ఇవే ప్రధాని మోదీ సాధించిన ప్రగతి అని సీపీఐ జిల్లా కమిటీ సభ్యురాలు మేకల కుమారి అన్నారు. మండలంలోని ములగలపాటివారిగూడెం గ్రామంలో ఆమె శనివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రమాదకారిగా మారారన్నారు. దేశంలోని ప్రజల సొమ్ముతో అదానీ, అంబానీలు బాగుపడుతుండగా, పేదల ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఆమెతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

రేపు జిల్లాలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (ఇబ్రహీంపట్నం): ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను సోమవారం ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సీపీఐ శ్రేణులకు, ఏఐటీయూసీ, కార్మిక ప్రజాసంఘాలు, సానుభూతిపరులకు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 1886 వరకు రోజుకు 20 గంటలు వెట్టిచాకిరి చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు, మొట్టమొదటిగా అమెరికాలోని చికాగో నగరంలోని పారిశ్రామిక కార్మికులు రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తామంటూ చేసిన మహా ప్రదర్శనపై, ఆనాటి అమెరికా ప్రభుత్వం పరిశ్రమల యాజమానులు ఒకటై, 1886 మే 1న జరిపిన పాశవిక తుపాకీ కాల్పులలో నేలకొరిగిన కార్మికుల శరీరాల నుండి రక్తంకారి, రోడ్డుపై ఏరులై పారుతున్న ఒక కార్మిక వీరుడు తన చేతి రుమాళ్లను రక్తంలో ముంచి ఇదే మన శ్రమజీవుల జెండా అంటూ, నేలకొరిగిన వీరోచిత చారిత్రక పోరాటంలో ఉద్భవించినదే ఎర్రజెండా, 137 వ మే డే ఉత్సవాలను విశ్వ వ్యాప్తంగా ప్రపంచ కార్మికుల పర్వదినంగా జరుపుకుంటున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో నగరాలు, పట్టణములు, నియోజకవర్గాలు, మండలాలు, డివిజన్లు, గ్రామాలు, ఇలా ప్రతి వీధినీ ఎర్ర తోరణాలతో అలంకరించి, అరుణ పతాకాలను ఎగురవేసి, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని సీపీఐ, ఏఐటీయూసీ, అన్ని ప్రజా కార్మిక సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల, ప్రజాస్వామిక పాలనా విధానాలను ఎండగట్టే ఉద్యమాలను మరింత బలోపేతం చేసుకుని అన్ని శ్రామిక వర్గాల హక్కుల రక్షణ దినంగా కూడా, ఈసారి 137 వ మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోటేశ్వరరావు కోరారు.

అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపనలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక 22వ డివిజన్‌లోని దోబీఖనాలో వృత్తి దారులకు అవసరమైన షెడ్డు, జిమ్ ఆధునీకరణ, అవుట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శనివారం నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైసీపీ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి శంకుస్తాపన చేశారు. రూ.27 లక్షలతో ఆధునీకరించనున్న దోబీఘాట్‌లో షెడ్డు, రూ.7 లక్షలతో వ్యవయంతో స్వర్గపురి అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 22 డివిజన్‌లోని జిమ్‌కు అవసరమైన రూ.15 లక్షలతో నూతన పరికరాలు, ఆధునికరించిన జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్‌ను కార్పొరేటర్ కొండారెడ్డి శాలువాతో సత్కరించగా, స్థానిక యువకులు, పెద్దలు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పొరేటర్ కొండారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర్, ఏఈ రాజేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లింపునకు నేడే ఆఖరు తేదీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు చెల్లింపులపై 5శాతం రాయితీకి ఒక్క రోజు మాత్రమే ఉందని ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపు 30వ తేదీ వరకు 5శాతం రాయితీతో గడువు ఇవ్వటం జరిగిందన్నారు. నగరంలోని అన్ని క్యాష్ కౌంటర్లు ఆదివారం అయినప్పటికీ ఉదయం 9గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పని చేస్తాయని ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యాలయాల్లో సమావేశాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: వేసవి సెలవుల ఆరంభం సందర్భంగా విస్సన్నపేటలోని ప్రభుత్వ విద్యాలయాల్లో శనివారం ఉపాధ్యాయులతో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సెలవుల్లో నేర్పాల్సిన క్రమశిక్షణ, అదనపు విద్యాబోధన, తమ పాఠశాలలో అవలంభించే విద్యా విధానాలను వివరించారు.

IN THE HON'BLE COURT OF V ADDL. JUNIOR CIVIL JUDGE: VIJAYAWADA
I.A.NO. 567/2022
AND O.S NO. 2150/2022
Between :
STATE BANK OF INDIA,
Rep by Chief Manager Retail Assets Central processing Centre, RACPC-II, Gayatrinagar, Vijayawada-8
......Petitioner/ plaintiff
And
Yantrapati Bueliah Celestina and 3 others.....Respondents / Defendants
To,
2nd Respondents/ 2nd Defendant
Yantrapati Shalom Raju,S/o late Jayaraju, D.No. 17-14-9, Baptist Nagar, Gandhinagar, Vijayawada, NTR District -520003.
3rd Respondents/ 3rdDefendant
Jalla Kalpana, w/o Pratap Kumar D.No: 17-21-4, Basavayya Street, Pezonipet,JL Rao House, Vijayawada.
4th Respondents/ 4th Defendant
Jalla Pratap Kumar, S/o Naga MalleswaraRao, D.No.17-21-4, Basavayya street, Pezonipet, JL Rao House, Vijayawada
పై నెంబరు దావాలో 2 టు 4 ప్రతివాదులకు సమన్లు నిమిత్తము, I.A. నెం: 567/2022 నందు 2 టు 4 రెస్పాండెంట్స్ నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు substitute సర్వీసు ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ది.04-05-2023వ తేది న ఉదయం 10.30 గం.లకు స్వయంగా గానీ, మీ అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలువు కొనవలెను.లేనిచో మీపై పరోక్షమున పై దావా నందు మరియు పిటీషన్ నందు ఎక్సుపార్టీ ఉత్తర్వులు జారీచేయుబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది 04-05-2023
(By Order of the Court)
M.Koti Nagaih, B.com, B.L.
Advocate,
D.No: 41-7-27A,Varma Street, Near Andhra Bank, Krishna lanka,Vijayawada-13.
Ph: 98665 61358

అభ్యాస విద్యాలయం వార్షికోత్సవం

-ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల నృత్యాలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : స్థానిక పిబి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో శనివారం అభ్యాస విద్యాలయం వార్షికోత్సవం సందడి ఘనంగా నిర్వహించారు. ఈ సందడి మాత్రం ప్రత్యేకం, భిన్నం. భిన్న భారతీయ రాష్ట్రాల, విభిన్న దేశాల సంప్రదాయ జానపద నృత్యాలు, వినసొంపైన లలిత,జనపదగీతాలు, ఆరోగ్యకరమైన హాస్యనాటికల సాగసైన మేళవింపుగా కార్యక్రమం సాగింది. ఒక్కో నృత్యానిది ఒక్కో అందం, ఒక్కో ఆహార్యం, తీరైన అలంకరణ, తగినట్టుగా అమరిన అందమైన నగలు, కంఠాభరణాలు, కర్ణాభరణాలు, గాజులు, పాపిడిబిళ్ళలు, వడ్డాణాలు....ఇవన్నీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎల్ కె జీ పిల్లలు సీతాకోక చిలకలై చచ్చిన రెక్కలు, యూ కె జీ చిన్నారులు ఎక్కి వచ్చిన రంగురంగుల గుర్రాలు, డప్పులు, గుడిసెలు, భవనాలు, ఆకాశంలో జింకలబండిలో ఎగిరే సంతాక్లాజ్ లాంటి భారీ సెట్టింగులూ చూపారులను ఆకట్టుకున్నాయి. అత్యంత తక్కువ ఖర్చుతో ఈ అద్భుతాలు సృష్టించడం అన్నది గొప్ప అనుభవమని, ఎన్నో మెళకువలు, నైపుణ్యాలను ఆత్మవిశ్వాసాన్ని పెంచే అద్భుతమైన అవకాశమని ప్రిన్సిపాల్ వై వి కృష్ణ తెలిపారు. అందుకే స్కూల్లోని ప్రతి విద్యార్థి ఏదో ఒక విధంగా ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొంటాడాని చెప్పారు. ఇదికేవలం ఒక సాంస్కృతిక ప్రదర్శన మాత్రమే కాదని, పిల్లల సృజనాత్మక నైపుణ్యాలను, పాటలు,నృత్యాలు,నటనలో వారి ఆసక్తిని,అభినివేశాన్ని, ఆనందాన్ని వ్యక్తపరిచే ఒక సమగ్ర కార్యక్రమం అనీ ఆయన చెప్పారు. దీని వెనుక అభ్యాస విద్యాలయం సిబ్బంది, విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని వివరించారు.

జగనన్న కాలనీల గృహనిర్మాణాలు వేగవంతం

జగనన్న హౌసింగ్ కాలనీల పనులకు బిల్లులు చెల్లిస్తాం : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గుత్తేదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జగనన్న హౌసింగ్ కాలనీల్లో నీటి సరఫరా పనులకు చెందిన పెండింగ్‌లో ఉన్న రూ.5.65 కోట్లు త్వరలో చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జగనన్న కాలనీల్లో నీటి సరఫరా పనులపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా అధికారులు, గుత్తేదారులతో కలెక్టర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నేరవేర్చాలనే లక్ష్యంతో జగనన్న గృహ నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఎన్నడు లేని విధంగా జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవానికి జగనన్న కాలనీల్లో గృహాలను మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పనలో భాగంగా త్రాగునీరు, విద్యుత్, రహదారులు ప్రధానమైనవన్నారు. జగనన్న కాలనీలలోని 446 లే అవుట్లలో తాగునీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.13528.39 లక్షలు మంజూరు చేసిందన్నారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో 150 కాలనీలలో నీటి సరఫరా అందించేందుకు కాలనీల జాబితాను సమర్పించడం జరుగుతుందని, ఇప్పటివరకు 118 కాలనీ లే అవుట్లలో బోర్‌వెల్స్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని, మిగిలిన 32 లేఅవుట్లలో ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా నీటిని అందిస్తున్నారన్నారు. తాత్కాలిక నీటి సరఫరాకు రూ.26.80 కోట్లుతో 259 పనులను చేపట్టేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. చేపట్టిన పనులకు ఇప్పటి వరకు రూ.6.06 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఇంకా చెల్లించాల్సిన రూ.6.56 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుత్తేదారులు పూర్తి చేసిన పనులకు రూ.5.65 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో తాత్కాలిక నీటి సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ఎం.రజినీకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డీ.వెంకటరమణ, గుత్తేదారులు బీఎస్.భరద్వాజ, సీహెచ్ కృష్ణదాస్, ఎం.సుభాకర్, వేణు, రాజశేఖర్, పీ.హరిబాబు, పీ.సతీష్ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సంపూర్ణ ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యార్థులు విద్యపై శ్రద్ధ చూపుతారని, విద్యార్థుల్లో రక్త హీనతను నివారించేందుకు అందించే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా అందించేందుకు తల్లితండ్రులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక పటమటలంక కేఎస్ఆర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ శనివారం ముఖ్య అతిదిగా ఆహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి వారికి పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి అనీమియా శాతాన్ని నమోదు చేసి రక్తహీనతను నివారించేందుకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు దాదాడ 45 రోజుల పాటు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఐరన్ మాత్రలను విద్యార్థుల తల్లితండ్రులకు అందజేసి విద్యార్థులు వాటిని వినియో గించేలా చూడాలన్నారు. గతం కంటే బిన్నంగా మధ్యహ్న భోజనలో పూర్తి పౌష్టికాహారం, రాగిజావను ఇస్తుందన్నారు. గర్భిణీలకు పోషణ్ పక్వాడా, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ్, వైఎస్ఆర్ కిట్లు ద్వారా పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విధ్యాశాఖాధికారి సీవీ.రేణుక, డీఎంహెచ్‌వో డాక్టర్ సుహాసిని, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామం ఆఫీసర్ డాక్టర్ జీ.మాధవి, విద్యాశాఖ ఏడా కేవీఎల్ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా కళాశాల విస్సన్నపేటకు మార్పు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల గురుకుల కళాశాల(ప్రతిభా కళాశాల)ను విస్సన్నపేటకు మార్పు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏర్పాటు జరిగిన తొలినాళ్లలో ఈ కళాశాలను ఎ.కొండూరు మండలంలోని పాత భవనాల్లో నిర్వహించగా, అనంతర కాలంలో కొండపర్వలో నడుస్తున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణానికి మార్పు చేశారు. విద్యార్థినులకు మౌలిక సదుపాయాలను మరింత అదనంగా పెంపు చేసే దిశగా అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో విస్సన్నపేటలో గతంలో బీసీ సంక్షేమశాఖ నిర్మించిన సమీకృత వసతిగృహం(ఇంటిగ్రేటెడ్ హాస్టల్)ను పరిశీలించారు. ఈ భవనం విద్యార్థినులకు సదుపాయంగా ఉంటుందని నిర్ణయించి, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాన్ని పరిశీలించినవారిలో గిరిజన సంక్షేమశాఖ విద్యావిభాగం జిల్లా డిప్యూటీ డైరక్టర్ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎం.రుక్మాంగదయ్య, గిరిజన గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త జి.జాన్సన్ దేవరాజ్, ప్రతిభా కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీలక్ష్మి ఉన్నారు.

అంకమ్మ వెండి తాపడానికి రూ.15 వేలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలోని అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండితాపడం తయారికి జగ్గయ్యపేట పట్టణ వాస్తవ్యులు పసల జగదీష్ బాబు. కనకదుర్గ దంపతులు రూ.15 వేలు, గోశాలలోని గోమాతలకు రూ.5 వేల విలువైన దానాను ఆలయ కార్య నిర్వహణ అధికారి జీవిడిఎస్ లీలా కుమార్‌కు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని, ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రక్షణ నిధి నెమలి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పీటిసి సభ్యులు కోట శ్యాముల్, దేవస్థానం చైర్మన్ కావూరి శశిరేఖ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కావూరి వినయ్ కుమార్, చెరకు నర్సారెడ్డి, జి చెన్నకేశవరెడ్డి, పలువురు వైయస్ఆర్సీపీ నేతలు, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి : కమిషనర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు పట్టణంలోని హోటళ్లను శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్‌తో కలిసి శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుకను రద్దు చేసిన నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా రద్దు చేయడమైనదని, జగ్గయ్యపేట పట్టణ వర్తక, వాణిజ్య సముదాయల యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలియజేస్తూ, పాటించకపోతే జరిమానాలు విధిస్తారని, షాపు వ్యాపార లైసెన్సును రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజారోగ్య దృష్ట్యా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా షాపు యజమానులు క్లాత్ లేదా జ్యూట్ బ్యాగులు వినియోగించి ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరారు.

జెఇఇ-మెయిన్-2023 ప్రవేశ పరీక్ష ఫలితాలలో

శారదా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : జెఇఇ-మెయిన్-2023 ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొఘల్రాజపురంలోని శారద విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో మంచి ర్యాంకులను సాధించారు. జాతీయస్థాయిలో యు. లిఖిత (902), డి. బద్రినాథ్ (916), జి. తేజస్విని (1024), యమ్ గణేష్ పవన్ గోకుల్ (1296), కె. విధాత్రి (1926), యమ్. కీర్తన (2302), జి. షణ్ముఖరెడ్డి (2435) వి. అభిఘ్నశ్రీ (3322), వి, కీర్తన (4486), జి. తేజస్విని (2824) వై. ఝాన్సీలక్ష్మి (3686), ర్యాంకులను సాధించారు.తమ విద్యార్థులు జెఇఇ-మెయిన్ -2023 ప్రవేశ పరీక్షలో చక్కటి ప్రతిభ కనబరిచారని, తమ కళాశాల కేవలం డేస్కాలర్స్ విద్యార్థులతోనే ఉత్తమ ఫలితాలను సాధించగల్గిందని విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై రమేష్ బాబు తెలిపారు. తమ విద్యాసంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారని, ఇంత తక్కువ మంది విద్యార్థులతో ఇంత మంచి ఫలితాలు సాధించడం చాలా ఆనందముగా ఉందని,అధ్యాపకులను, విద్యార్థులను విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి అభినందించారు. ఒత్తిడి లేని, విలువలతో కూడిన విద్య, విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల సలహాలు, సూచనలు, ప్రశాంత వాతావరణం, ఆన్లైన్ పరీక్షా ప్రణాళిక విద్యార్థులకు ఎంతో అనుకూలించిదని కళాశాలల ఇ.యస్.ఆర్.కె ప్రసాద్ తెలియజేశారు. ఈ విధంగా ఫలితాలను సాధించడానికి విద్యార్థుల పట్ల మేనేజ్మెంట్ చూపిన వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని కళాశాలల జి.యమ్ జి.వి. రావు తెలియజేశారు.

ఐఐటీ జేఈఈ మెయిన్స్‌లో శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఐఐటీ జె 2023 మెయిన్స్ ప్రవేశ పరీక్షా ఫలితాలలో మొగల్రాజపురం లోని శ్రీ శ్రీనివాస - గ్రావిటీ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని సంస్థ చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. మొగల్రాజపురంలోని సంస్థ కార్యాలయంలో ఆలిండియా స్థాయిలో ర్యాంకులు విద్యార్థులను శనివారం సాయంత్రం అభినందించారు. ఈసందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎస్. రాహుల్ కౌశిక్ ఆలిండియా స్థాయిలో 34వ ర్యాంకు, కె. సిద్ధార్థ 597వ ర్యాంకు, మోనాల4 726వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే 90 శాతం పైన 35 మంది విద్యార్థులు సాధించి ఎన్ఐటిలో సీట్లు సాధించారని పేర్కొన్నారు. అలాగే ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాఈలలో జూనియర్ ఎంపిని విద్యార్థి వి.కమల తేజస్విని 470 మార్కులకు 464 మార్కులు సాధించిందని, మరో విద్యార్థి టి. శివరామకృష్ణ 470 మార్కులకుగాను 463 మార్కులు సాధించినట్లు తెలిపారు. 450కిపైగా 18 మంది విద్యార్థులు సాధించారన్నారు. జూనియర్ బైపిసి కేటగిరిలో సిహెచ్. దుర్గారావు 440 మార్కులకుగాను 432 మార్కులు, కె.దివ్యజ 440 మార్కులకుగాను 424 మార్కులు సాధించినట్లు తెలిపారు. శ్రీనివాస గ్రావిటీ విద్యా సంస్థ గత 5 సంవత్సరాల క్రితం ప్రారంభించామని నాటి నుండి ప్రతి ఏటా ఐఐటిలో ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ వద్ద గల అనుభవం. అంకితభావం కల అధ్యాపకుల కృషి వల్లనే మంచి మార్కులు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్ పరుచూరి నీలిదు. ప్రిన్సిపాల్, వై.భణి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

జేఈఈ మెయిన్‌లో 'ఎస్సార్' విద్యార్థుల విజయపతాకం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటి, ట్రిబుల్ ఐటీ లో ప్రవేశానికి నిర్వహించిన జేఈఈ మెయిన్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అన్ని కేటగిరిలలో విజయపతాకాన్ని ఎగురవేశారని తెలిపారు. శనివారం గుంటుపల్లి గ్రామంలోని ఎస్సార్ కళాశాల క్యాంపస్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీజీఎం రమణ మాట్లాడుతూ, గుంటుపల్లి క్యాంపస్ నుండి కొల్లి రంజిత్ రెడ్డి 419 సాధించారని, అలాగే వెయ్యిలోపు ర్యాంకులను పదిమంది విద్యార్థులు సాధించారని తెలిపారు. గత 52 సంవత్సరాలుగా పటిష్టమైన ప్రణాళికలతో హై స్కూల్ నుండి ఎంసెట్, ఐఐటీలతో విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ పోటీ పరీక్షల్లో అత్యంత ర్యాంకులు సాధిస్తున్న మా విద్యార్థులు ఈ సంవత్సరం జేఈఈ మెయిన్ లో విశిష్ట మార్కులు, ర్యాంకులు సాధించారని ఈ ఫలితాలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జీఎం ప్రసాద్, అరవింద్, జోనల్ ఇంచార్జ్ కృష్ణారావు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మూడోరోజు సహస్ర చండీ యాగం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : సహస్ర చండీ యాగం మూడోరోజు ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు. శనివారం ఉదయం ఉభయ దాతల దంపతులతో శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రధాన యాగ శాలల్లో చండీ యాగం 80 మంది ఋక్విత్తులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం వేలాదిమంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఫ్లిప్‌కార్ట్‌తో ఎరా ప్రీ బుకింగ్

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : టెక్ ఇన్నోవేషన్ స్టార్టప్ మ్యాటర్, దేశీయంగా వృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యంతో వినియోగదారులు అత్యంత సౌకర్యవంతంగా మ్యాటర్ ఎరా మోటర్ బైక్‌ను ముందస్తు బుకింగ్ చేయడంతో పాటుగా మ్యాటర్ ఎరా కొనుగోలు చేయడమూ చేయవచ్చు. వారు ప్రత్యేక ఆఫర్ల ప్రయోజనాలను పొందే అవకాశం లభిస్తుందన్నారు. తద్వారా అత్యంత ఆకర్షణీయమైన అవకాశంగా ఇది విద్యుత్ వాహనాల దిశగా మారేందుకు తోడ్పడుతుందనీ వివరించారు.

కంటి ఆరోగ్యానికై సూచనలు ఇస్తున్న

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిపుణులు

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిపుణులు మంచి కంటి ఆరోగ్యానికై ముఖ్యమైన సూచనలను ఇస్తున్నారు. సూర్యుడి తీవ్రమైన వేడి గాలిలోని అధిక స్థాయి కాలుష్య కారకాలు మన కళ్ళు ఇన్ఫెక్షన్లు, ఎరుపుదనం, దురద ఇన్ఫ్లమేషన్లకు సులభంగా లోనయేటట్లు చేయవచ్చన్నారు. విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని డాక్టర్ అమన్ జోత్ కౌర్ మాట్లాడుతూ వేసవికాలంలో కండ్లకలక అల్ట్రావయలెటబహిర్గతమవడంవలనకూడా కళ్ళు పొడిబారవచ్చన్నారు. అందువలన, వేసవికాలంలో సముచిత జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కంటి సమస్యలను నివారించడంలో మీకు సహాయపడవచ్చనీ వివరించారు.

పనుల నాణ్యతలో ఎలాంటి రాజీపడొద్దు

నగర పాలక సంస్థ కమిషనర్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేసన్ : గన్నవరం ఎయిర్‌పోర్టు కారిడార్ నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్ ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలనీ సంభందిత అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇంకా జరగాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.

2వ భారత్ గౌరవ్ రైలుకు స్వాగతం

చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను, పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలోని విశిష్టమైన ప్రదేశాలను సందర్శించేందుకు,భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే లక్ష్యంతో రైల్వే మంత్రిత్వ శాఖ రైలు ప్రయాణం ద్వారా అనుసంధానించడానికి భారత్ గౌరవ్ రైలు అనే పేరుతో రెండవ రైలు నేడు(శనివారం) విజయవాడ మీదుగా ప్రయాణిస్తుందని డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎండి.అలీఖాన్ తెలిపారు. శనివారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నుండి ప్రారంభం అయిన రెండవ రైలు పేరును గంగా పుష్కరాల యాత్ర గా నామకరణం చేసారు .దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) మొదటి సర్వీస్ ప్రొవైడర్‌గా భారత్ గౌరవ్ రైలు నమోదు చేసుకుంది. రైలు శనివారం విజయవాడకు వచ్చిన సందర్భంగా రైల్వే అధికారులు,స్కౌట్స్ & గైడ్స్,స్కూల్ విద్యార్థి,విద్యార్థులు ఘనస్వాగం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం,అద్భుతమైన చారిత్రక ప్రదేశాలను భారతదేశం మరియు ప్రపంచ ప్రజలకు ప్రదర్శించడానికి భారతీయ రైల్వేలు భారత్ గౌరవ్ థీమ్ ఆధారిత టూరిస్ట్ సర్క్యూట్ రైళ్లను ప్రవేశపెట్టాయన్నారు.కాశీ,పూరి,అయోధ్య చాలా ఎక్కువ డిమాండ్ ఉన్న మార్గాలని, ఇటువంటి పర్యాటక రైళ్ల వలన ప్రయాణికులకు ఎక్కువ సౌలభ్యం, భద్రతతో వారి డిమాండ్‌ను తీరుస్తాయన్నారు.ఈ పర్యటన ప్రయాణికులకు వైవిధ్యమైన, సౌకర్యవంతమైన పర్యాటక అనుభూతిని అందిస్తుందని అన్నారు. విజయవాడ నుండి 110 మంద్రి ప్రయాణికులు బయలుదేరి వెళ్ళారు.ఈ రైలు అన్నీ రకాల వసతులతో కలిసిన ప్యాకేజీతో సేవలను అందిస్తుంది,ప్రయాణీకులు ఆ ఏర్పాట్ల గురించి ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పర్యాటక రంగంలో విశేష అనుభవం ఉన్న ఐ ఆర్ సి టి సి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత పర్యటన కార్యక్రమాలను ను రూపొందించిందన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ పి.బి.ఎన్.ప్రసాద్,ఐఆర్‌సిటిసి ఎఓ యజ్ఞేశ్వరావు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీని మరింతగా బలోపేతం చేయాలి

టిడిపి సమావేశంలో బేగ్ పిలుపు.

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని తెలుగుదేశం పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ పిలుపునిచ్చారు. శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) సూచనల మేరకు టీం టి.డి.పి ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ అధ్యక్షులకు, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్‌కు, బూత్ ఇంచార్జి ఎస్/టెలిగ్రామ్ బాట్/ మన టిడిపి యాస్/ ఓటర్ వెరిఫికేషన్/ హౌస్ మ్యాపింగ్ పై శిక్షణా కార్యక్రమం విజయవాడ పంజా సెంటర్ నందు హాజీయ బ్యాంకెట్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్. బేగ్ మాట్లాడుతూ పనిచేసేవారికే భవిష్యత్తు వుంటుందన్నారు. నా బూత్ నా భవిష్యత్తు అన్న చందాన ప్రతి ఒక్క బూత్ కన్వీనర్లు పనిచేయాలనీ, సెక్షన్ ఇంచార్జి నియామకం, ఓటర్ రేంజ్ మ్యాపింగ్ ప్రక్రియ ఓటర్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఇంటిగ్రేడ్ ట్రైనర్ ఐటీడీపీ అధ్యక్షులు అద్దేపల్లి శివ మాట్లాడుతూ మన టిడిపి యాప్ రియల్ టైం స్ట్రాటజిక్ బూత్ టెలిగ్రామ్ యాప్ డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు తమ ఫోన్లలో ఎక్కించుకొని డైలీ పార్టీ కార్యక్రమాలను దాన్లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి బూర కనకారావు, కార్యక్రమంలో ప్రొఫెషనల్ వింగ్ ప్రధాన కార్యదర్శి వసీమ అక్రం, జిల్లా ఆర్టిఎ కోఆర్డినేటర్ అశోక్, జిల్లా ఓటర్ వెరిఫికేషన్ కోఆర్డినేటర్ షేక్ కాజా, నియోజకవర్గ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ కోడిలోయిన స్రవంతి, ఐటీడీపీ కోఆర్డినేటర్ బెవర రవికుమార్, ఓటర్ వెరిఫికేషన్ కోఆర్డినేటర్ ముదిగొండ శివ, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు గంటారాజు తదితరులు పాల్గన్నారు.

రోడ్డు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగింపు

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల నక్కలంపేట రోడ్డు పొలిమార దగ్గర నుండి కంచికచర్ల డంపింగ్ యార్డ్ వరుకు జాతీయ రహదారి కి ఇరువైపుల ఉన్న కంప చెట్లును మరియు ఎరువు దిబ్బలను శనివారం నాడు కంచికచర్ల గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగింపు పనులు చేపట్టారు. డి ఎల్ పి ఓ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను ఎరు వు దెబ్బలను తొలగింపు పనులను సర్పంచ్ వేల్పుల సునీత,వైసిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల సునీత, వైసిపి నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి కి ఇరువైపుల కంపచెట్లు, వేస్ట్ గా పడి ఉన్న ప్లాస్టిక్ కవర్ల డబ్బాలు అశుభ్రంగా పడి ఉన్న సందర్భంలో వాటిని గ్రామ పంచాయ తీ నిధులతో పరిశుభ్రం చేయించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలోని ఇళ్ల మధ్యన ఉన్నటు వంటి వేస్ట్ చెత్త కవర్లు ప్లాస్టిక్ డబ్బా లను జాతీయ రహదారిపై రోడ్డు ఇరువైపుల ఉన్న కంప చెట్ల తొల గింపు పనులు చేపట్టడం జరిగింది అన్నారు. ముఖ్యంగా గ్రామస్తులు మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచు కునేందుకు ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీకి సహకరించాలని సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ కోరారు. ప్రధాన రహదారి ఇరు వైపులా ఎరువు దిబ్బలు, పనికిరాని మట్టి వేయకుండా డంపింగ్ యార్డ్ వద్దకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనగాల రవికుమార్, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారా వు,మరియు నాగులు మీరా,బెజ్జం భుషణం, చెల్లి సుధాకర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన యూసీడీ పీవో శకుంతల

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ విభాగం ఆధ్వర్యంలో 44వ డివిజన్ సారంగం సమీపంలో ఉన్న నైట్ షెల్టర్ పక్కన ద్వారా సుదర్శన్ సేవా సమితి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని నగర పాలక సంస్థ యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ కే.శకుంతల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంత సేవా సంస్థలు ముందుకు రావటం అభినందనీయమన్నారు. సుదర్శన్ సేవా సంస్థను ఆదర్శంగా తీసుకుని మరింత మంది ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు మైలవరపు దుర్గారావు, సుదర్శన్ సేవా సమితి ప్రతినిదులు సంజీవరావు, శిరీష, సింధు, రజిని నైట్ షెల్టర్స్ ఇన్‌చార్జి మమతా, సర్కిల్-1 దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య దశ, దిశను మార్చిన కవి శ్రీశ్రీ

ఎస్సార్ఆర్‌లో ఘనంగా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ : తెలుగు సాహిత్యం దశను మార్చిన అభ్యుదయ కవి శ్రీశ్రీ అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో మహాకవి శ్రీశ్రీ స్థానం తిరుగులేనిదనీ, సమాజాన్ని ఆలోచింపచేసి, చైతన్యపరచి , అభ్యుదయపథంలో నడిపించేలా సాహిత్యాన్ని సృష్టించిన యుగకర్త శ్రీశ్రీ అని కొనియాడారు. మన సాహిత్యాన్ని సుసంపన్నం చేసుకునే బాధ్యత యువత, విద్యార్థుల పైనే ఉందన్నారు. శ్రీశ్రీ సాహిత్యం శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని చాటిచెప్పిన గొప్పకవిత్వమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కే.భాగ్యలక్ష్మి శ్రీశ్రీ సాహిత్యం అనితర సాధ్యమని , సామాన్యులకోసం కలం పట్టిన శ్రీశ్రీ సాహిత్యాన్ని విద్యార్థులు అధ్యయనం చేయాలన్నారు. విద్యార్థులకు పద్యపఠనం పోటీలను నిర్వహించేందుకు ప్రోత్సాహకంగా రూ.20,000/- సొంత నగదును విరాళంగా అందించిన జిల్లా కలెక్టరు యస్ . ఢిల్లీరావును ఈ సందర్భంగా సత్కరించారు. విద్యార్థుల్లో పద్యసాహిత్యం పట్ల ఆసక్తి, అవగాహన పెంపేందే సదాశయంతో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పద్యపఠనం పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన అవనిగడ్డ ప్రభుత్వడిగ్రీ కళాశాల కు చెందిన టి. శ్రీధాత్రికి పదివేల రూపాయలు, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిని ఎస్ఆర్ఆర్ కాలేజీ విద్యార్థులు బహుమతి డి.విజయ్, గోపీచంద్‌కు నగదు బహుమతులతో పాటు జ్ఞాపిక,ప్రశంసాపత్రంను బహూకరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిపార్ట్ మెంట్ మామిళ్ళపల్లి ఆదిశేషు, తెలుగు పీజీ విభాగాధిపతి డాక్టర్ కే.ఆర్.జి.శేషుకుమార్ , తెలుగు విభాగాధిపతి వై.శ్రీలత, సూపరింటెండెంట్ ఉమామహేశ్వరి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కే.రమేష్ , అధ్యాపకులు అనిత, ముప్పా పద్మనాభం, డి.బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రోతలను ఆకట్టుకున్న సురవరపు విద్య, ఉమల గాత్ర కచేరి

విశాలాంధ్ర-విజయవాడ : త్యాగరాజస్వామి వారి జయంతుత్సవాలు ఆద్యంతం రమ్యంగా సాగుతున్నాయి. సంగీత సద్గురు త్యాగరాజస్వామి 256వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శివరామకృష్ణ క్షత్రం(రామకోటి)లోని త్యాగరాజస్వామి వారి దివ్య సన్నిధిపై సద్గురు సంగీత సభ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు గత నాలుగో రోజులుగా జరుగుతున్నాయి. శనివారం జరిగిన గాత్ర కచేరిలో బెంగుళూరుకు చెందిన సురవరపు విద్య, ఉమలు తమదైన ప్రతిభతో భక్తులను ఓలలాడించారు. సుమారు అరగంటపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు అహూతులు విశేషంగా తరలివచ్చారు. త్యాగరాజస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆరాధనల్లో రఘువీర రణధీర- హంసధ్వని రాగ-రూపక తాళ, నీవాడ - సారంగ రాగం -ఖానా చపు తాళ, ఈ రాముని - వకుళాభరణం రాగం- మిశ్ర చపు తాళ, ఈ వసుధ-సహన రాగం - ఆది తాళ వంటి కీర్తనలను చిన్నారులు వారి గాత్రంతో శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు త్యాగరాజ స్వామి వారి జ్ఞాపికను అందజేశారు.

ముగిసిన 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా జగ్గయ్య పేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జగ్గయ్య పేట పట్టణంలో విజయోత్సవ ర్యాలీని శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ నలుమూలల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు పార్టీ కార్యకర్తలతో ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను స్వగృహం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో పట్టణంలోని ప్రధాన రహదారులు గుండా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన మా నమ్మకం నువ్వే జగన్ మెగా పీపుల్ సర్వే 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు వారికోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించడం జరిగిందని తెలిపారు. మెగా పీపుల్ సర్వేలో 1 కోటి 45 లక్షలు కుటుంబాలకు పైగా పాల్గొనడం మరియు 1 కోటి 10 లక్షలు మిస్డ్ కాల్స్ రావడం గొప్ప విశేషం అన్నారు.ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని చెప్పారు.వీటన్నిటినీ చూసి ప్రతిపక్షాలకు నిద్రపట్టడం లేదని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు.

రైల్వేస్టేషన్‌కు రోటరీ మిడ్‌టౌన్ వీల్ ఛైర్లు బహుకరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకుల కోసం రోటరీ మిడ్‌టౌన్ ఐదు చక్రాల కుర్చీలు అందించింది. శనివారం రైల్వేస్టేషన్‌లోని స్టేషన్ డైరెక్టర్ కార్యాలయం విఐపి లాంజ్‌లో మిడ్‌టౌన్ జిల్లా గవర్నర్ ఎకెఎస్ భాస్కర్ రామ్ నుండి 5 వీల్ చైర్లను సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ డీసీఎం మాట్లాడుతూ గత 5 దశాబ్దాలుగా రోటరీ మిడ్ టౌన్ చేపడుతున్న దాతృత్వ, సమాజ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆర్థరైటిస్ రోగులు, దివ్యాంగులు, వృద్ధులు తమ కోచ్‌ల వద్దకు సులభంగా చేరుకోవడానికి వీల్ చైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రయాణీకులకు లైసెన్స్ పోర్టర్ల ద్వారా,ఐఆర్‌సిటిసి కియోస్క్ యాప్ నుండి ప్లాట్‌ఫారమ్ నెం.1లో నామమాత్రపు రుసుము చెల్లించి వీల్ చైర్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత, సంక్షేమ కార్యకలాపాలు ఇతర ఆచరణీయ మార్గాల ద్వారా అన్ని ముఖ్యమైన స్టేషన్లలో ప్రయాణీకుల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను పెంచడానికి విస్తరించడానికి డివిజన్ ప్రధాన ప్రాధాన్యత ఇస్తోందని రోటరీ మిడ్‌టౌన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రోటరీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ పి.బి.ఎన్.ప్రసాద్,చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,రోటరీ మిడ్‌టౌన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు,టిక్కెట్ చెకింగ్, బుకింగ్ సిబ్బంది పాల్గొన్నారు.